# 13

# సిలువ: దాని కార్యసార్థకత

యేసు సిలువమరణము విజయవంతముగా సాధించిన విశేషమేమిటి? ఆయన మరణము చరిత్రలో జరిగిన ఒక ప్రమాదం కాదు., సరికదా అది కేవలము ఆయన యొక్క ఆదర్శముల వైపు అందరి దృష్టిని ఆకర్షించుటకు ఇష్టపూర్వకంగా తననుతాను త్యాగంచేసికొనిన ఒక హతసాక్షి యొక్క మరణమూ కాదు. యేసు దుష్టశక్తుల చేత జయింపబడలేదు, కానీ ఆయనే ఆ దుష్టశక్తులపై ఒక గొప్ప విజయాన్ని సాధించాడు. ఆయన మరణము దేవుని యొక్క ఆరు ఉద్దేశములను శక్తిమంతముగా సాధించినది.

### ఆయన మరణము పాత నిబంధనను నెరవేర్చినది

యేసు తన శిష్యులతో ఇలా చెప్పాడు,

> ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనంలనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు. ఆకాశమును భూమియు గతించిపోయిన గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దాని నుండి యొక్క పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను (మత్తయి 5:17, 18).

యేసు పాత నిబంధన సంబంధులందరికి మెస్సీయయై యుండెను. ఆయన సిలువ మీద మరణించినప్పుడు, “మనలను క్రీస్తు నొద్దకు నడిపించుటకు మనకు బాలశిక్షకుడై యుండిన” పాత నిబంధన, తీసివేయబడినది (గలతీయులకు 3:24, 25).

> ... ఆయన మన సమాధానమైయుండి మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలు గల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కొట్టివేయుటచేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను. ఇట్లు సంధిచేయుచు, ఈ యిద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి, తన సిలువవలన ఆ ద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, దేవునితో సమాధానపరచవలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు సమాధానకారకుడై యున్నాడు (ఎఫెసీయులకు 2:14-16).

సిలువ మీద, యేసు పాత నిబంధనను నెరవేర్చాడు, గనుక ఈ విధముగా ఆయన యూదులను అన్యజనులను అదివరకు వేరుచేసిన “విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును” – అనగా, మోషే నియమమును అని మరో మాటలో చెప్పుకొనవచ్చును – “తన శరీరమందు” రద్దుచేసాడు.

యేసు మరణించుచు, ఆయన “సమాప్తమైనది!” అని కేకవేసాడు. ఆనాటి భయంకరమైన సందర్భంలో మోషే ద్వారా ఇశ్రాయేలు ఇవ్వబడిన ధర్మశాస్త్రము “సమాప్తమైన” ఒక విషయమై యుండెను. యేసు మరణించినప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రిందికి రెండుగా చినిగినదను వాస్తవము పరలోకమును సమీపించుటకు సంబంధించిన పాత విధానము కొట్టివేయబడి దేవుని సన్నిధి లోనికి మానవులు సమీపించుటకు అందుబాటులో ఉండునట్లు నూతనమైన మరియు ఉత్తమమైన మరొక మార్గము పరిచయము చేయబడినదనియు సూచించినది.

## ఆయన మరణము క్రొత్త నిబంధనకు ప్రారంభోత్సవము చేసినది

ఆయన ప్రభు రాత్రి భోజనమును వ్యవస్థీకరించినప్పుడు, యేసు, "ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము" అని చెప్పాడు (మత్తయి 26:28). ఆయన చిత్తమును (ఆయన నిబంధనను) అమలులో ఉంచుటకు యేసు మరణించుట ఆవశ్యకమై యుండినది. హెబ్రీయులకు 9:16-23 ఇలా చెప్పుచున్నది,

> మరణ శాసనమెక్కడ ఉండునో అక్కడ మరణశాసనము వ్రాసినవాని మరణము అవశ్యము. ఆ శాసనమును వ్రాసిన వాడు మరణము పొందితేనే అదిచెల్లును; అది వ్రాసినవాడు జీవించుచుండగా అది ఎప్పుడైనను చెల్లునా? ఇందుచేత మొదటి నిబంధనకూడ రక్తములేకుండ ప్రతిష్ఠింపబడలేదు. ధర్మశాస్త్ర ప్రకారము మోషే ప్రతి యాజ్ఞను ప్రజలతో చెప్పిన తరువాత, ఆయన నీళ్లతోను, రక్తవర్ణముగల గొఱ్ఱెబొచ్చుతోను, హిస్సోపుతోను, కోడెలయొక్కయు మేకలయొక్కయు రక్తమును తీసికొని - "దేవుడు మీకొరకు విధించిన నిబంధన రక్తమిదే." ... అని చెప్పుచు, గ్రంథముమీదను ప్రజలందరిమీదను ప్రోక్షించెను.
>
> అదేవిధముగా గుడారముమీదను సేవాపాత్రలన్నిటిమీదను ఆ రక్తమును ప్రోక్షించెను. మరియు ధర్మశాస్త్రప్రకారము సమస్త వస్తువులును రక్తము చేత శుద్ధిచేయబడుననియు, రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును పరలోకమందున్న వాటిని వస్తువులు ఇట్టి బలుల వలన శుద్ధిచేయబడవలసియుండెను గాని పరలోక సంబంధమైనవి వీటికంటె శ్రేష్ఠమైన బలులవలన శుద్ధిచేయబడవలసియుండెను.

మొదటి నిబంధన రక్తము చేత ఆమోదింపబడినట్లుగానే, క్రొత్త నిబంధన కూడా రక్తము చేతనే ఆమోదింపబడినది. క్రొత్త నిబంధనకు ప్రారంభోత్సవము చేయుటకు యేసు మరణము ఆవశ్యకమై యుండినది. క్రొత్త నిబంధనతో నిర్దిష్టముగా సంబంధము కలిగియున్న సిద్ధాంతములు క్రీస్తు మరణముతో చెరపరాని విధంగా సంబంధము కలిగినవై యున్నవి - ఉదాహరణకు బాప్తిస్మమునకు సంబంధించిన సిద్ధాంతములు (రోమీయులకు 6:3, 4), ప్రభువు రాత్రి భోజనము, మరియు సంఘము.

## ఆయన మరణము సంఘమును కొనుక్కొన్నది

యేసు సంఘమును నిర్మించాడు (మత్తయి 16:16-19), కానీ ఆయన దానిని కొనుటకు మూల్యము కూడ చెల్లించాడు. "*దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును* కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి" అని పౌలు, ఎఫెసీయుల పెద్దలతో చెప్పుచున్నాడు (అపొస్తలుల కార్యములు 20:28). ఎఫెసీ 5:23-25లో, క్రీస్తు "శరీరమునకు (అనగా, సంఘమునకు; ఎఫెసీయులకు 1:22, 23) రక్షకుడై" యున్నాడని మరియు "క్రీస్తు సంఘమును ప్రేమించి ... దాని కొరకు తన్నుతాను అప్పగించుకొనెను" అనియు మనము నేర్చుకొందుము.

దేవుని ప్రణాళికలో సంఘము ప్రాముఖ్యమైనదై యున్నాదా? ఔను! క్రీస్తు సంఘమును తన రక్తముతో కొనుటకు మరణించాడు! క్రీస్తు సంఘమును ప్రేమించాడు మరియు దానిని రక్షించుటకు మరణించాడని పరిశుద్ధ సత్యవేదము చెప్పుచున్నది! గనుక సంఘము రక్తమును మూల్యముగా చెల్లించి కొనబడిన వ్యవస్థయై యున్నది! గనుక మనము సంఘమును

ఎన్నడును చిన్నబుచ్చకూడదు, కానీ మనము దానిని విశ్వాసనీయమైన సభ్యులమై యున్నామని నిశ్చయపర్చుకొనవలెను.

## ఆయన మరణము పాపమునకు చికిత్సను సమకూర్చినది[1]

క్రీస్తు మరణము పాపములను తీసివేయునని క్రొత్త నిబంధన నొక్కి చెప్పుచున్నది. "లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను" అని, పౌలు రచించాడు (1 కొరింథీయులకు 15:3బి; 1 పేతురు 3:18; 2:24 కూడ చూడుము). క్రీస్తు "మనలను ప్రస్తుతపు దుష్టకాలములో నుండి విమోచింపవలెనని మన పాపముల నిమిత్తము తన్ను తాను అప్పగించుకొనును" అని గలతీయులకు 14 వివరించుచున్నది. ఆయన ప్రభు రాత్రిభోజనమును వ్యవస్థాపించినప్పుడు, "ఇది నా రక్తము ... అనేకుల కొరకు చిందింపబడుచున్నది" అని యేసు చెప్పాడు (మత్తయి 26:28). దేవుని ప్రేమనుబట్టి, మనలను నీతిమంతులనుగా తీర్చుటకు యేసు మన పాపముల నిమిత్తము మరణించాడు. అటుతరువాత ఆయన విజయోత్సవముతో లేపబడ్డాడు (రోమీయులకు 4:25; 5:8 చూడుము).

పాపము యొక్క పర్యవసానమునకు యేసు మరణము చికిత్సను ఎలా సమకూర్చును? పాపము యొక్క పరిణామములు మరియు క్రీస్తు రక్తము చేత సమకూర్చబడిన సంబంధిత ప్రయోజనాలు పరిశుద్ధ బైబిలులో బహువిధ రీతిలలో చిత్రీకరింపబడినవి. ఈక్రింది భావనలు పరస్పరం ప్రత్యేకమైనవైయున్నవి; ఈ సత్యములు అతివ్యాప్తమగుచుండును. వాటి గూర్చి వేరువేరుగా గాని కలిపిగాని ఆలోచించినప్పుడు, ఆయన సిలువపై మరణించుట ద్వారా క్రీస్తు మన కొరకు చేసిన కార్యమునుబట్టి మనము కృతజ్ఞతతో హర్షించగలుగునట్లు అవి మనకు సహాయము చేయును.

### వేర్పాటు ఇక ఉండదు

*మానవుని పాపము వానిని దేవుని నుండి వేరు చేయును* (యెషయా 59:2). ఆదాము మరియు హవ్వ ఏదేను తోటలో నుండి వెళ్లగొట్టబడినప్పుడు వారు దేవుని నుండి వేరుచేయబడినట్లుగానే, మన పాపములు మనలను దేవుని సన్నిధికి దూరముచేయును. మనము పాపము చేయక మునుపు మనము దేవుని స్నేహితులమై యుంటిమి; పాపము చేసిన తరువాత, మనము ఆయన శత్రువులమయ్యాము.

*క్రీస్తు మరణము మానవులను దేవునితో సమాధానపర్చును.* పాపము మనలను దేవుని నుండి వేరు చేయును, కానీ క్రీస్తు మరణము మనలను దేవునికి సమీపస్థులనుగా చేసి మనలను ఆయనతో సమాధానపర్చినది. క్రీస్తు మరణము ద్వారా, మనము మరలా దేవుని స్నేహితులమగుదుము. "ఏలయనగా శత్రువులమై యుండగా, ఆయన కుమారుని మరణము ద్వారా మనము దేవునితో సమాధానపరచితిమి" అని రోమీయులకు 5:10ఎ సెలవిచ్చుచున్నది. పౌలు ఈ విధంగా వ్రాయుచున్నాడు,

> ఆ కాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులుకాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలులేని పరజనులును, నిరీక్షణలేనివారును, లోకమందు *దేవుడు లేనివారునై* యుండి. *క్రీస్తుకు దూరస్థులై యుంటిరని మీరు జ్ఞాపకము చేసికొనుడి. అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తు యేసునందు క్రీస్తు రక్తము వలన సమీపస్థులై యున్నారు'* (ఎఫెసీయులకు 2:12, 13).

దేవుడు “మనలను క్రీస్తుద్వారా తనతో సమాధానపరచుకొన్నాడు.” ఆయన “వారి అపరాధములను వారి మీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచుండెను” (2 కొరింథీయులకు 5:18, 19ఎ). “ఆయన [మన ప్రభువైన యేసు క్రీస్తు] ద్వారానే మనము ఇప్పుడు సమాధానస్థితి పొందియున్నాము” అని రోమీయులకు 5:11 పునఃరుక్తము చేయుచున్నది (కొలొస్సయులకు 1:19, 20 కూడ చూడుము).[2] దేవుని నుండి వేరు చేయబడిన పాపులు మరలా ఆయనతో సమాధానపరచబడునట్లు యేసు మరణించాడు!

**ఉగ్రత యిక ఉండదు**

*మానవుని పాపము దేవుని ఉగ్రతకు చోటిచ్చును* (యోహాను 3:36; ఎఫెసీయులకు 5:6–7). పాపము మానవున్ని దేవుని నుండి వేరు చేయుట మాత్రమే కాదు, గాని అది దేవునికి ఆగ్రహము పుట్టించి మానవునిని ఆయన ఉగ్రతకు గురిచేయును. “దుర్నీతి చేత సత్యమును అడ్డగించు మనుష్యుల యొక్క సమస్త భక్తిహీనత మీదను, దుర్నీతి మీదను దేవుని కోపము పరలోకము నుండి బయలుపరచబడుచున్నది” అని పౌలు రచించాడు (రోమీయులకు 1:18).

*క్రీస్తు మరణము దేవునికి ఒక ప్రాయశ్చిత్తముగా పనిచేయుచున్నది.* అనగా, సిలువ దేవుని ఉగ్రతను శాంతింపజేయు సాధనమై యున్నదని మరో మాటలో చెప్పుకొనవచ్చును; దేవుడు మానవునిపై తన అనుగ్రహము చూపునట్లు యేసు మరణము ఆయనను ప్రేరేపించును.[3] దేవుడు “క్రీస్తు యేసు రక్తమునందలి విశ్వాసము ద్వారా” ఆయనను ఒక “కరుణాధారముగా ప్రదర్శించాడు” (రోమీయులకు 3:26). “కావున ప్రజల పాపములకు పరిహారము కలుగజేయుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కనికరమును నమ్మకమునుగల ప్రధాన యాజకుడగు నిమిత్తము, అన్ని విషయములలో ఆయన [క్రీస్తు] తన సహోదరులవంటి వాడు కావలిసివచ్చెను” అని హెబ్రీయులకు 2:17 సెలవిచ్చుచున్నది. యోహాను ఇలా వ్రాస్తున్నాడు,

> నా చిన్నపిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులు మీకు వ్రాయుచున్నాను. ఎవడైనను పాపము చేసిన యెడల, నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రి యొద్ద మనకున్నాడు; *ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు;* మన పాపములకు మాత్రమే కాదు, సర్వలోకమునకు శాంతికరమై యున్నాడు (1 యోహాను 2:1, 2).

అటుతరువాత ఇదే పత్రికలో, “మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను; ఇందులో ప్రేమ యున్నది” అని యోహాను చెప్పుచున్నాడు (1 యోహాను 4:10).[4] క్రీస్తు రక్తము దేవుని ఉగ్రతను ప్రాయశ్చిత్తము చేయును గనుక, పౌలు ఇలా వ్రాస్తున్నాడు, “కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత *నిశ్చయముగా ఆయన ద్వారా దేవుని ఉగ్రత నుండి రక్షింపబడుదుము*” (రోమీయులకు 5:9).

క్రీస్తు మన పాపముల నిమిత్తము బల్యర్పణగా తన ప్రాణమునర్పించాడని చెప్పుకొనుట ఇదే ఆలోచనను వ్యక్తము చేయుటకు మరొక విధానమై యున్నది. మనము ఈ క్రింది విధముగా చదువుదుము,

> [అయితే క్రీస్తు రాబోవుచున్న మేలులవిషయమై ప్రధానయాజకుడుగా వచ్చి] ... తానే నిత్యమైన విమోచన సంపాదించి, హస్తకృతము కానిది, అనగా ఈ సృష్టి సంబంధము కానిదియు, మరి ఘనమైనదియు, పరిపూర్ణమైనది యునైన గుడారముద్వారా, మేకలయొక్కయు కోడెలయొక్కయు రక్తముతో కాక, తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధస్థలములో ప్రవేశించెను. ఏలయనగా మేకలయొక్కయు, ఎడ్లయొక్కయు రక్తమును, మైలపడిన వారిమీద ఆవుదూడ బూడిదె చల్లుటయు, శరీరశుద్ధి కలుగునట్లు వారిని పరిశుద్ధపరచినయెడల, నిత్యుడగు ఆత్మ ద్వారా తన్నుతాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనిన క్రీస్తు యొక్క రక్తము, నిర్జీవ క్రియలను విడిచి జీవము గల దేవుని సేవించిటకు మీ మనస్సాక్షిని ఎంతో యెక్కువగా శుద్ధిచేయును (హెబ్రీయులకు 9:11-14).

పాత నిబంధన ప్రకారము పాపములు ప్రాయశ్చిత్తము చేయుబడుటకు జంతువుల బల్యర్పణలు అవసరమయ్యాయి (కానీ చిట్టచివరకు అవి నిరర్థకమైపోయాయి; హెబ్రీయులకు 10:4). ఈనాడు మనము చేయు (మరియు పాత నిబంధన క్రింద చేసిన పాపములను; హెబ్రీయులకు 9:15) పాపములకు క్రీస్తు మరణము ప్రాయశ్చిత్తము చేస్తుంది. దేవుని ఉగ్రతను తప్పించుకొనుటకు, పాప ప్రాయశ్చిత్తము ఆనాడు ఎంత అవసరమై యుండెనో, అది ఈనాడు సహితం అంతే అవసరమై యున్నది. కాబట్టి, దేవుని ఉగ్రతను అనుభవించవలెనని ఆశించని ప్రతివాడు క్రీస్తు రక్తముచేత రక్షింపబడవలెను!

**దాసత్వము ఇక లేదు**

*మానవుని పాపము వానిని తనకు బానిసగా చేసికొంటుంది* (యోహాను 8:34బి). రోమీయులకు 6:16-18లో మనము ఈ క్రింది విధంగా చదువుదుము,

> లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురో, అది చావునిమిత్తముగా పాపమునకేగాని, నీతి నిమిత్తముగా విధేయతకే గాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా? మీరు పాపమునకు దాసులై యుంటిరి గాని యే ఉపదేశక్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయపూర్వకముగా లోబడినవారై, పాపము నుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి; ఇందుకు దేవునికి స్తోత్రము.

అందరు పాపము చేయుదురు (రోమీయులకు 3:23; 1 యోహాను 1:8, 10). గనుక అందరు పాపమునకు దాసులై యున్నారు.

*క్రీస్తు మరణము పాపులను పాపము యొక్క దాసత్వము నుండి స్వతంత్రులనుగా చేయును.* క్రీస్తు మానవులను స్వతంత్రులనుగా చేయుటకు వచ్చాడు (యోహాను 8:32). క్రైస్తవులముగా మనము పాపము నుండి స్వతంత్రులముగా చేయబడియున్నాము గనుక క్రీస్తు “తన రక్తము వలన మన పాపముల నుండి మనలను విడిపించాడు” అని ధైర్యముతో చెప్పగలము (ప్రకటన 1:6). మనలను మన పాపదాసత్వము నుండి విడిపించుటకు యేసు మూల్యము చెల్లించాడు. ఆయన “అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకు” వచ్చాడని ఆయన చెప్పాడు (మత్తయి 20:28; మార్కు 10:45; 1 తిమోతి 2:5, 6 చూడుము).[5] ఆయన మన నిమిత్తము విమోచన క్రయధనము చెల్లించాడు, లేక మనలను విమోచించాడు - అనగా, సిలువ మీద ఆయన మరణించుట ద్వారా - మనలను తిరిగి విలువ పెట్టి కొన్నాడు అని మరో మాటలో చెప్పుకొనవచ్చును. కాబట్టి, “దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన, మనకు విమోచనము

అనగా మన అపరాధాములకు క్షమాపణ, మనకు కలిగియున్నది" అని మనము చెప్పగలము (ఎఫెసీయులకు 1:7). క్రైస్తవులమైనందువలన, మనము "విలువపెట్టి కొనబడినవారము" అను వాస్తవమునుబట్టి మనము సంతోషించగలము (1 కొరింథీయులకు 6:20). మనము – "వెండి బంగారముల వంటి క్షయ వస్తువులచేత" కాదు గాని "అమూల్యమైన రక్తము చేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిమి" (1 పేతురు 1:18, 19; యోహాను 1:29 చూడుము). క్రీస్తు వైపు తిరుగుట, పాపము యొక్క బానిసత్వము నుండి తప్పించుకొనుటకు, స్వేచ్ఛగా ఉండుటకు, గల ఒకే ఒక మార్గమై యున్నది.

### మరణము ఇక ఉండదు

*పాపము మానవులను చంపును* (రోమీయులకు 6:23). పాపము ఒకరిని దానికి బానిసగా చేసికొని అటుతరువాత దాని జీవితమును వానికిచ్చును, కానీ పాపము వానికి చెల్లించు జీతము మరణమై యున్నది! రోమీయులకు 6:23లో పేర్కొనబడిన మరణము (ఒకని పాపము వలన వాడు భౌతికముగా మరణించినను) అది కేవలము భౌతిక మరణము కాదు; వాస్తవంగా, అది ఆధ్యాత్మిక మరణమై యున్నది. ఇటువంటి మరణము అనగా ఇప్పుడు దేవుని నుండి వేర్పాటు కలుగజేసి అటుతరువాత అది నిత్య మరణముకు, లేక దేవుని నుండి శాశ్వత వేర్పాటుకు దారి తీయును![6] "మీ అపరాధముల చేతను పాపముల చేతను మీరు చచ్చినవారై యుంటిరి" అని పౌలు ఎఫెస్సు పట్టణములోని క్రైస్తవులతో అన్నాడు (ఎఫెసీయులకు 2:1).

*క్రీస్తు మరణము మనలను మరలా జీవింపజేస్తుంది.* "అయినను (దేవుడు) మనము మన అపరాధముల చేత చచ్చినవారమై యుండినప్పుడు ... 'క్రీస్తు రక్తము వలన' (ఎఫెసీయులకు 2:13) క్రీస్తుతో కూడ బ్రదికించెను" (ఎఫెసీయులకు 2:4, 5). యేసు మానవులకు జీవము నిచ్చుటకు వచ్చాడు; కానీ జీవమునిచ్చుటకు, ఆయన తన సొంత ప్రాణమును అర్పింపవలసి వచ్చినది (యోహాను 10:10, 11). మనము జీవించునట్లు ఆయన మరణించాడు! సిలువ వలన, మనము మరలా జీవించగలము!

### శాపం యిక ఉండదు

*పాపము ఆత్మలను ఖండిస్తుంది; పాపమునకైన దండన నిత్య శిక్షయని దేవుని న్యాయము శాసిస్తుంది.* అనగా, మన పాపమునుబట్టి, దైవీకమైన సార్వత్రిక శాసనము ప్రకారము, మనకు నిత్య నరక యాతన శిక్షగా విధింపబడినదని మరో మాటలో చెప్పుకొనవచ్చును. ఎందుకని? ఎందుకనగా పాపమనునది పరిపూర్ణంగా పరిశుద్ధుడును (కీర్తనలు 145:17) ఆయన చర్యలన్నియు న్యాయములై యున్నవాడునైన దేవునికి (ద్వితీయోపదేశకాండము 32:4) విరోధంగా బుద్ధిపూర్వకంగా అవమానము కలుగజేయుటయై యున్నది. దేవుడు పరిశుద్ధుడు గనుక, ఆయన పాపమును సహించలేడు. ఆయన న్యాయవంతుడైన దేవుడు గనుక, ఆయన పాపమును శిక్షించాల్సిందే. అనంతమైన దేవునికి విరోధంగా చేయబడు పాపమునకు అంతములేని నరక శిక్ష ఒకే ఒక్క న్యాయవంతమైన శిక్షయై యున్నది!

*క్రీస్తు మరణము మన పాపములకు విధింపబడు జరిమానా చెల్లించును.*[7] మనము

పాపులమైనప్పటికిని దేవుడు మనలను రక్షింపవలెనని కోరుచున్న (2 పేతురు 3:9) ప్రేమామయుడైన దేవుడై యున్నాడు (1 యోహాను 4:8, 16, 19). పాపిని రక్షించిన పాపమునకు తగిన శిక్ష విధించుటకు ఆయన ఒక మార్గమును సమకూర్చాడు. ఆయన మన పాపములను క్రీస్తుపై మోపాడు! యేసు, సిలువ మీద దండనము, మన పాపములకు న్యాయసమ్మతమైన శిక్షను, అనుభవించాడు. ఆయన గొల్గొతాపై మరణించినప్పుడు మన దోషములను ఆయన భరించాడు,

> అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు, ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను (రోమీయులకు 5:8).

> ... మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రాను మీద మోసికొనెను; ఆయన పొందిన గాయముల చేత మీరు స్వస్థత నొందితిరి (1 పేతురు 2:24).

> దేవుని కృప వలన ఆయన ప్రతి మనుష్యుని కొరకు మరణము అనుభవించునట్లు. దూతల కంటె కొంచెము తక్కువవాడుగా చేయబడిన, యేసు, మరణము పొందినందున, మహిమాప్రభావములతో కిరీటము ధరించినవానిగా ఆయనను చూచుచున్నాము (హెబ్రీయులకు 2:9).

> ఏలయనగా మనలను దేవుని యొద్దకు తెచ్చుటకు, అవినీతిమంతుల కొరకు నీతిమంతుడైన క్రీస్తు, శరీర విషయములో చంపబడియు, ఆత్మ విషయములో బ్రదికింపబడి, పాపముల విషయములో ఒక్కసారే శ్రమపడెను (1 పేతురు 3:18; రోమీయులకు 5:18, 19; 2 కొరింథీయులకు 5:14, 15).

మన రక్షకుడు, సిలువ మీద, లోక పాపములను ఆయనే తానే భరించాడు. ఆయన “మన కోసము శాపమై మనలను ధర్మాశాస్త్రము యొక్క శాపము నుండి, విమోచించాడు – ఇందును గూర్చి, ‘మ్రాను మీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడు’ అని వ్రాయబడియున్నది” (గలతీయులకు 3:13, 14). “మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను [క్రీస్తును] మన కోసము పాపముగా చేసెను” (2 కొరింథీయులకు 5:21).

క్రీస్తు సిలువ మరణము దేవుడు న్యాయవంతుడై యుండునట్లు – పాపములకు శిక్ష విధించువాడు – మరియు నీతిమంతులనుగా తీర్చువాడై – అయోగ్యులైన పాపులను రక్షించువాడై – యుండునట్లు చేసినది. పౌలు ఇలా వ్రాస్తున్నాడు:

> ... అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు, కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే క్రీస్తు యేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు; పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓర్మి వలన ఉపేక్షించినందున ఆయన తన నీతిని కనుపరచవలెనని, క్రీస్తు యేసు రక్తమునందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను. దేవుడిప్పటి కాలమందు తన నీతిని కనబరచునిమిత్తము, తాను నీతిమంతుడును యేసునందు విశ్వాసముగలవానిని నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన ఆలాగు చేసెను (రోమీయులకు 3:23–26).

సిలువ మీద, న్యాయము అధికారస్వరంతో అడుగుచుండినది ఇయ్యబడింది: పాపము శిక్షింపబడింది, గనుక నీతిమంతులనుగా తీర్చుట సాధ్యమయ్యింది. సిలువ యొద్ద, మరణ

శాసనము, నిత్య దండన గూర్చినది, మనము మరలా జీవించగలుగునట్లు ఎత్తివేయబడినది!

రక్షణ గూర్చి మనము ఏ యే పదములు చెప్పుకొన్నను – విమోచన, సమాధానపర్చబడుట, నీతిమంతులుగా తీర్చబడుట, ప్రాయశ్చిత్తము, ఒక నూతన జీవము లేక ఒక నూతన జన్మము, లేక స్వతంత్రులనుగా చేయబడుట – దానిని సాధ్యము చేయునది సిలువ మీద చిందింపబడిన యేసు రక్తమే! సిలువమరణము మన పాపముల కొరకు అందుబాటులో నున్న ఒకే ఒక్క విరుగుడను సమకూర్చును.[8]

### ఆయన మరణ పునరుత్థానములు దుష్టుని జయించినవి

హెబ్రీయులకు 2:14, 15లో, మనము ఈ క్రింది విధముగా చదువుదుము.

> కాబట్టి, ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున, ఆ ప్రకారమే మరణము యొక్క బలముగలవానిని, అనగా, అపవాదిని, మరణము ద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణభయము చేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును, ఆయన కూడ రక్తమాంసములలో పాలివాడాయెను.

యేసు సిలువవేయబడినప్పుడు, అపవాది ఒక గొప్ప విజయాన్ని సాధించాడన్నట్లగుపించినది. బహుశా దేవుని కుమారునిపై విజయము సాధించాడని వాడనుకొని యుంటాడు. ఏదిఏమైనా, వేషభాషలు మోసం చేస్తాయని రుజువుచేసిన పునరుత్థానము శిష్టశక్తులు ఓటమిపాలయ్యాయని అగుపించుచుండిన పరిసిత్థి దేవుని గొప్ప విజయముగా మార్చివేసినది. సిలువ మీద, యేసు అపవాదిని ఓడించాడు, మరణమును జయించాడు, మరియు మనలందరిని మరణ భయమునుండి విడిపించాడు.

### ఆయన మరణము మనకు దేవుని ప్రేమను చూపించినది

దేవుడు మనలను ఎంతగా ప్రేమించుచున్నాడు? ఈ ప్రశ్నకు సిలువ తన వాగ్ధాటితో సవివరమైన సమాధానాన్ని మనకిచ్చుచున్నది:

> మనము ఆయన ద్వారా జీవించునట్లు, దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను. దీనివలన దేవుడు మనయందుంచిన ప్రేమ ప్రత్యక్షపరచబడెను. మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చితమై యుండుటకు తన కుమారుని పంపెను, ఇందులో ప్రేమ యున్నది (1 యోహాను 4:9, 10; యోహాను 3:16 చూడుము).

“తమ స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువాని కంటె, ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు” అని యేసు చెప్పాడు (యోహాను 15:13). ఆయన సిలువ మీద మరణించినప్పుడు యేసు ప్రదర్శించిన ప్రేమ ఇంత కంటె గొప్పదై యుండెను ఏలయనగా ఆయన కేవలము తన స్నేహితుల కొరకు మాత్రమే కాదు, గాని తన శత్రువుల కొరకు కూడా మరణించాడు (రోమీయులకు 5:8). దేవుడు తన ప్రేమను మనకు నిదర్శనాత్మకంగా ప్రదర్శించవలెనని మనమడుగుటకు దీని కంటె గొప్పదైన ప్రదర్శన మరొకటి లేదు!

### ముగింపు

ఈ లోకములో కొన్ని విషయాలు మరీ తీవ్రంగా శక్తివంతమైనవై యుంటున్నవి. కానీ

క్రీస్తు మరణమును మించి శక్తివంతమైనది మరొకటి ఏదియును లేదు. సిలువ మీద యేసు మరణము పాత నిబంధనను నెరవేర్చి క్రొత్త నిబంధనకు ప్రారంభోత్సవము చేసినది. ఆయన మరణము ద్వారా, ఆయన సంఘమును విలువపెట్టి కొన్నాడు, పాపములకు ఒక విరుగుడును సమకూర్చాడు, దుష్టుని జయించాడు, మరియు దేవుని ప్రేమను ప్రదర్శించాడు.

అన్నిటిని మించి ప్రాముఖ్యమైన వాస్తవమేమనగా, ఆయన మరణించినప్పుడు, ప్రతి ఒక్కరు రక్షింపబడునట్లు యేసు మరణించాడు. నీవు యింతవరకును క్రీస్తునంగీకరించిన ఒక విశ్వాసివి కానట్లయితే, యేసునందు విశ్వసించుము, నీ పాపముల గూర్చి పశ్చాత్తాపపడుము, క్రీస్తునందలి నీ విశ్వాసమును ఒప్పుకొనుము, పాపక్షమాపణ కొరకైన బాప్తిస్మము పొందుము అటుతరువాత సిలువ సాధనము ద్వారా అనుగ్రహింపబడుచున్న రక్షణ వరమును నీవు స్వీకరించవచ్చును.

క్రీస్తును నిరాకరించుట, నీకు అందుబాటులో నున్న ఒకే ఒక్క రక్షణ నిరీక్షణను నిరాకరించినట్లే ఔతుంది. నిన్నెవరైనా ఎప్పుడైనా ప్రేమించినవాని కంటే నిన్ను ఎక్కువగా ప్రేమించుచున్నవానిని తృణీకరింపవద్దు!

---

సూచనలు

[1]ఈ అంశమునకు సంబంధించిన అదనపు సమాచారము కొరకు, Coy Roper రచించిన "If Jesus Was Such a Good Man, Why Did He Die Like a Common Criminal?" in "Contemporary Religious Questions," *Truth for Today* (February 1991): 41-44. చూడుము, ఈ పాఠము ఇంటర్నెట్‌లో http://www.biblecourses.com/english/en_lessons/EN_199102_10.pdf. కూడ అందుబాటులో ఉన్నది. [2]NASB బైబిల్‌లోని రోమా 5:11లో నున్న "reconciliation" అను పదము KJVలో "atonement" అని వ్రాయబడినది. ఈ పదములకు సమానార్థము నిచ్చు గ్రీకు పదము *katallagē,* ఇది ఒక మూలాధారమునుబట్టి, "వ్యక్తుల మధ్య ఒక మార్పు లేదా శత్రుత్వమున్న పరిస్థితిలో నుండి స్నేహములకు దారితీయు సమాధాన పరిస్థితి లోనికి వచ్చుట అని అర్థమిచ్చుచున్నది. ఇది *apolutrōsis* ..., విమోచనము, దైవికమైన రక్షణ చర్య, దేవుని ఉగ్రత నిలిచిపోవుట యొక్క ఫలితమై యున్నది" (Spiroa Zodhiates, ed., "Lexical Aids to the New Testament," *Hebrew-Greek Key Word Study Bible* [Chattanooga, Tenn.: AMG Publishers, 1977], 1846). [3]"సిలువ మీద క్రీస్తు చేసిన బలియాగము పాపమునకు విరోధమైనదైయున్న నీతిమంతమైన దేవుని ఆగ్రహమును శాంతింపజేయును (రోమా 1:18) మరియు దేవుడు పాపి యెడల కలిగియుండు ఆయన చిత్తవృత్తిని అది మార్చివేయును" (James Smeal, *Study Guide for DC 301V, Systematic Christian Doctrine Videotape Course* [Florence, Ala.: Heritage Christian University, n.d.], 28). [4]1 యోహాను 2:2లో "ప్రాయశ్చిత్తము" అని భాషాంతరీకరణము చేయబడిన పదము యొక్క ఇతర అనువాదములలో కూడా "పాపపరిహార బలి" (NRSV; NIV; see the REB), "ప్రాయశ్చిత్తముల" (RSV; NAB; see the NJB), "మనలను అపవిత్రపరచు పాపమునకు పరిహారము" (NEB), "మన పాపములను తీసివేయు బలి" (CEV), "ఒకరికొరకైన ప్రాయశ్చిత్తము" (Phillips) అని యున్నవి. [5]" 'క్రయధనము' అను మాట అతి తరుచుగా ఎవరైనా ఒకరు అపహరింపబడిన సందర్భంలో వినబడుచుండును. 'క్రయధనము' అనునది వ్యక్తిని అపహరించుకపోయినవాడు(రు) బాధితుని విడుదల చేయక మునుపు అధికారస్వరంతో అడుగు వెలయై యున్నది. 'క్రయధనము' అని అనుపదింపబడిన భావము గ్రీకు పదము *lutron*లో కలిసియున్నది, కానీ ఈ పదము యొక్క అర్థం అంత కంటె విశాలమైనదై యున్నది. సెప్టువజింట్‌లో, గ్రీకు భాషలోనికి అనువాదం చేయబడిన పాత నిబంధనలో, ఒక బానిసను స్వతంత్రునిగా చేయుటకు చెల్లింపవలసి యుండిన మూల్యము ప్రస్తావింపబడిన సందర్భములో, సంధిషతులు నెరవేర్చబడు వరకు నిర్బంధింపబడి యున్న వ్యక్తి లేక, యుద్ధఖైదీ విడుదలను సాధించుటకు చెల్లింపబడవలసిన సొమ్ము మరియు ఇతర పద్ధతులలో విడిపింపబడివప్పుడు ప్రస్తావింపబడిన సందర్భంములో, ఈ పదము వాడబడినది. *Lutron* యొక్క ప్రాథమిక అర్థమును 'సొమ్ము చెల్లింపబడిన ద్వారా విడిపించుట' అని మనము సంక్షిప్తంగా చెప్పుకొనవచ్చును. క్రొత్త నిబంధనలో, ఈ పదము ప్రత్యేకంగా మనము పాప దోషభావము నుండి విడిపింబడునట్లు చెల్లింపబడిన సొమ్మును సూచించుటకు వాడబడినది. *Lutron* అని ఈ పదమే మత్తయి 20:28లో మరియు మార్కు 10:45లో మాత్రమే కనబడుతుంది, కానీ సంబంధిత పదములు 1 తిమోతి 2:5,

6 లో గల వాక్యభాగము కూడా కలుపుకొని, ఇతర వాక్య భాగములలో మన విమోచన విషయంలో వాడబడినవి (రోమా 3:24; ఎఫెసీయులకు 1:7; మరియు హెబ్రీయులకు 9:12 చూడుము) ... (David L. Roper, *The Life of Christ, 2 - A Supplement,* Truth for Today Commentary [Searcy, Ark: Resource Publications, 2003], 221-22). [6]దీనికి తోడుగా, ఆదాము చేసిన పాపమునుబట్టి సమస్త మానవులు భౌతికంగా మరణిస్తారు. [7]ఈ అభిప్రాయమునే లియోన్ మోర్రిస్ ఈ విధంగా వ్యక్తము చేసాడు: "ఆనాడు మరణించుట ద్వారా క్రీస్తు పాపము వలన కలుగు జీవితములకు తగినట్టి మరణము నొందాడు. ఆయన మరణము మన పాపముల పర్యవసానములతో వ్యవహరించుటకు కార్యసార్థకమైనదై యున్నది. మనలను మనమే మరణమును కలుగజేసికొన్నాము. ఇట్టి జోక్యమును క్రీస్తు తనపై వేసికొని మనలను దాని నుండి స్వతంత్రులనుగా చేసాడు" (Leon Morris, "The Centrality of the Cross," *Christianity Today* 10 [18 March 1966], 15). [8]పరాయివాడైన (క్రీస్తుమంగీకరించని ఒక విశ్వాసి) పాపి విషయంలో పాపమను సమస్యకు క్రీస్తురక్తము చికిత్సయై యున్నది; వాని పాపములు క్రీస్తురక్తము ద్వారా మాత్రమే క్షమింపబడును అప్పుడు వాడు దేవుని బిడ్డ కాగలడు. "ఆయన వెలుగులో నున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్య సహవాసముగలవారమై యుందుము, అప్పుడు *ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును*" అని అభయమియ్యబడిన క్రైస్తవుల విషయంలో కూడ ఇది వాస్తవమై యున్నది (1 యోహాను 1:7).